సాక్షి

# ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యం

## మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి



సాక్షి, సిటీబ్యూరో: ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. ప్రమాద రహిత ప్రయాణ సదుపాయమే లక్ష్యంగా ముందు కెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. గురువారం ఎల్అండ్టీ హైదరాబాద్ మెట్రో వర్క్ షాపులో జరిగిన తొలి భద్రతా సదస్సులో ఆయన మాట్లాడారు. అటు ప్రయాణికులు, ఇటు ఉద్యోగులు, సిబ్బంది భద్రతపై మెట్రో అనుసరిస్తున్న ప్రమాణాలకు అనేక భద్రతా అవార్డులు కూడా లభించినట్లు గుర్తు చేశారు. కచ్చితమైన భద్రత ప్రమాణాల అమలు కోసం నిరంతరం కృషి చేయాలని ఆయన సూచించారు. ఎల్అండ్టీ మెట్రోరైల్ ఎండీ, సీఈఓ, కేవీబీరెడ్డి మాట్లాడుతూ.. ప్రయాణికుల భద్రతపై గొప్ప నిబద్ధతను కలిగి ఉన్నట్లు చెప్పారు. ఎల్అండ్టీ హైదరాబాద్ మెట్రో రైల్, కియోలిస్ సంస్థకు చెందిన ఉన్నతాధికారులు, భద్రతా నిపుణులు, సిబ్బంది ఏర్పాటు చేసిన సేఫ్టీవాక్లో పాల్గొన్నారు. అనంతరం సేఫ్టీ ప్యాకెట్ డైరీని ఆవిష్కరించారు. ఎల్అండ్టీ మెట్రోరైల్ సీఈఓ సుధీర్ చిప్లూంకర్ తదితరులు పాల్గొన్నారు.